# ‘రచన’ రజతోత్సవ సంవత్సర సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత ‘రచన’ సంచికలు చూసి నొచ్చుకుని, ‘ఎందుకండీ ఇలా పడేశారు?’ అనడిగేరు.

‘సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను’ అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

‘వాటి ఖరీదు అంత కాదండీ’ అంటే, ‘పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!’ అని రిటార్ట్ ఇచ్చేరు.

‘అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన ‘బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు’ అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను’ అని అనడంతో, ఆయన, ‘భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!’ అన్నారు.

‘స్వచ్ఛ భారత్’, ‘స్వచ్ఛ హైదరాబాద్’ సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత ‘రచన’ సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ ‘రచన’ చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి ‘రచన’ తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని ‘వేలు’ పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"**
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

సంపుటి : 15
సంచిక : 11
ఫిబ్రవరి : 2016

# రచన
ఇంటింటి పత్రిక

285

పేజీలు : 100
వెల : ₹ 30/-

ముఖచిత్రం :: కైకేయి రణచాతుర్యం :: చిత్రకారుడు : బాపు (1971) :: సౌజన్యం : పంతం వేణు (కాకినాడ)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర) ;
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

**సంపాదకీయం..... 5**

**ప్రత్యేక రచన : భకారాగారి నవ్వుల నగారా**
**ముళ్లపూడి వెంకటరమణ 89**

'బాపు స్మరణీయం'

పేజీలు : 81 - 99

## సీరియల్ రచనలు

హలో... లక్షణా!
– వసుంధర 11

అనూహ్య పెళ్ళి
– సలీం 63

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 7

పజిలింగ్ పజిల్ – 285
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం – వసుంధర 43

మనలో మనిషి : ముళ్లపూడి వెంకట రమణ
– కవన శర్మ 75

## కథలు

కథాపీఠం కథ ...
గెలుపు పాఠం
– ఎన్. అనూరాధ 25

దానిమ్మ గింజలు
– తాడికొండ కె. శివకుమారశర్మ 32

ఆహా! ఆజ్యం
– 'చిట్టిబాబు' 40

ఎవరికెవరు ఈ లోకంలో...
– కాకాని చక్రపాణి 51

కథాపీఠం కథ ...
పాపికొండల నడుమ...
– 'యల్లాప్రగడ' 58

ఆనాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక కథ • అలనాటి బాపు బొమ్మతో...

ప్రాప్తి – ముళ్లపూడి వెంకటరమణ 81

**వచ్చే సంచికలో కథకులు ..........**

**దావులూరి జయలక్ష్మి : వీర పూర్ణచంద్రరావు : మంత్రవాది మహేశ్వర్ తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



[రాముడిచ్చిన ముద్రికను జానకి కిచ్చాడు. ఆమె కందులో రాముడు కనబడ్డాడు.]

సీత: నా స్వామి క్షేమంగా ఉన్నారా!

హను: ఉన్నారు తల్లీ ఉన్నారు నీలాగే శోకిస్తూ, నీపేరే జపిస్తూ నీ కొరకే జీవిస్తున్నారమ్మా! ఇంక ఈ వియోగం పరిసమాప్తం కావాలి. ఈ తనయుని భుజంపై అధిష్ఠించు తల్లీ! రెప్పపాటు కాలంలో నిన్ను రామయ్యవద్ద చేరుస్తాను.

సీత: అది వీరాధి వీరులకు పరువు కాదే. ఈ అల్ప శరీరంతో అబ్ధి దాటగలవా?

హను: మీ దీవెన వుంటే అనల్పమైన రూపాన్ని దాల్చగలను.

[హనుమ పంచ ముఖాలతో తన రూపం ప్రదర్శించాడు.]

వందే వానర నారసింహ ఖగరాట్
క్రోడాశ్వ వక్త్రాంచితం
నానాలంకరణం త్రిపంచనయనం
దేదీప్యమానం రుచా
హస్తాబ్జైః అసి ఖేట పుస్తక సుధా
కుంభం కుశాద్రిం హలం
ఖట్వాంగం ఫణి భూరుహం దశభుజం
సర్వారి గర్వాపహం.

హను: నన్నుమించిన ఉద్దండులు రామదండులో ఉన్నారమ్మా! వారితో స్వామి తరలివచ్చి నీచెర విడిపిస్తారు. వారికివ్వడానికి నీగురుతు దయచేస్తే, తిన్నగా వాడివద్దనే వాలతాను.

[జానకి చూడామణిని తీసి యిచ్చింది.]

శ్రీరామునిగా, సీతగా ఎన్టీఆర్, అంజలీదేవి తెలుగువారి మనోవాకిట సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నా, తమ మీద తమకున్న అచంచల విశ్వాసంతో బాపు రమణలు శోభన్‌బాబు, చంద్రకళలతో 'సంపూర్ణ రామాయణం' (1971) సినిమా తీసి అందరిచేతా 'బాపురే!' అనిపించారు.

రామాయణాన్ని నిజంగా 'సంపూర్ణం' చేయడంలో ప్రముఖ పాత్ర పోషించింది ముళ్లపూడివారు ఆరుద్రతో కలిసి రూపొందించిన స్క్రిప్ట్ అన్నది నిర్వివాదాంశం!

అందులో ముఖ్యంగా రామభక్తుడు తన అనల్పమైన రూపాన్ని ప్రదర్శించిన సన్నివేశం పేర్కొనదగినది.



అప్పటికీ ఇప్పటికీ మరెవరూ అలా చూపించింది లేదు.

ఆంజనేయుడి పంచ ముఖాలను గురించి ప్రాచుర్యంలో ఉంది గానీ దశ భుజాల గురించిన ప్రస్తావన లేదు. ఐదు ముఖాలలో ఒకటి మీసంతో ఉండడం మరో విశేషం! ఆంజనేయుడంటే ఆర్జా జనార్ధనరావే అని ప్రఖ్యాతి పొందిన నటుడే ఈ సినిమాలో పంచ ముఖ ఆంజనేయుడిగా దర్శనమిచ్చాడు.

'సంపూర్ణ రామాయణం' సినిమా తల్చుకున్నప్పుడల్లా నాకు ముందుగా తలపుకు వచ్చేది పంచముఖ ఆంజనేయుడే! అందుకు సహేతుకమైన కారణం లేకపోలేదు. నాకు ఊహ తెలిసిన నాటి నుండీ మా ఇంట పూజామందిరంలో పంచముఖ ఆంజనేయుల వారి పటం ఉండేది. అయితే అందులో ఆయనకు దశ భుజాలు గానీ, ఒక ముఖానికి మీసంగానీ లేవు. అదీ సంగతి!

✪ ✪ ✪

దశరథుడు కైకకు ఇచ్చిన మూడు వరాలు రామాయణ కథకు మూలం. ఆ వరాలకు సంబంధించిన సన్నివేశాన్ని బాపుగారు నిలువెత్తున చిత్రించి కైక మందిరంలో అలంకరించడం మరో విశేషం! ఆ చిత్రమే ఈ నెల ముఖచిత్రం!

**285**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలువు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

285 (ఫిబ్రవరి, 2016) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– *సంపాదకుడు*

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

రేఖాచిత్రం



## ప్రేమించు

పొదివి పట్టుకున్న బాల్యం
తూనీగలా ఎగిరిపోయినప్పుడు
సీతాకోక చిలుకలా వాలిన యౌవనాన్ని ప్రేమించు....!
రంగులు చిమ్మిన యౌవనం
మబ్బులు కమ్మిన ఆకాశంలా వెలుతురు తగ్గినప్పుడు
నిన్ను నీకు గుర్తు చేసిన పెద్దరికాన్ని ప్రేమించు....!
ఎందరికో దారి చూపిన పెద్దరికం
పొద్దువాలిన సూర్యుడిలా జారుతున్నపుడు
సాయంకాలం నీరెండలా పరుచుకున్న వృద్ధాప్యాన్ని
ప్రేమించు....!

వెన్నెలున్నంతకాలం జాబిలినీ
చీకటి చిక్కబడినప్పుడు చుక్కల్నీ ప్రేమించు!
ఎదురైన ప్రతి అనుభవాన్నీ
ఎదురు దెబ్బ తగిలినప్పుడు తీయటి బాధనీ ప్రేమించు...!
స్నేహం వెలిగినప్పుడు అనుభూతుల్నీ
ఏకాంతం నేస్తమైనప్పుడు, కమ్ముకునే జ్ఞాపకాన్నీ
ప్రేమించు...!

బ్రతకడాన్ని ప్రేమించు,
బ్రతుకుబాటని ప్రేమించు....!
జీవనాన్ని ప్రేమించు,
జీవితాన్ని ప్రేమించు....!!

*(సెప్టెంబర్, 2003)*

బాపిస్టుల కోసం

బాపిస్టుల సహకారంతో

బాపిస్టు తయారించిన

# బాపు ఉత్తర రచన

## తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- ✪ అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ✪ ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- ✪ అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ₹ 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"** payable at "Hyderabad" and sent to : 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

# గెలుపు పాఠం




**తప్పించుకు తిరుగువాడు ధన్యుడే!... పోటీ విషయంలో తప్పితే...!**

– వసుంధర

గేటు తీసుకుని వచ్చిన మల్లమ్మ, 'అమ్మా, పాల డబ్బు లిస్తారా?' అంటూ హాలు గుమ్మంలోకి వచ్చి కూర్చుంది.

అప్పుడే ఫోను సంభాషణ ముగించిన అన్నపూర్ణ, 'అరుణా! మల్లమ్మ వచ్చింది చూడు, పాల పద్దు వేసి డబ్బు లిచ్చి పంపు' – లోపలున్న కోడల్ని పిలిచి మల్లమ్మ మాటలు వింటూ కూర్చుంది అన్నపూర్ణ .

'అమ్మా, మా భలేగా చేసినారమ్మా మీ పుట్టిన్రోజు. అంతలోనే అందర్నీ అన్ని పనులకీ పరుగులెత్తించేరు సుభాషిణమ్మ. భలే సరదా అయినోరమ్మా ఆ యమ్మ. ఎంత మంచి భోజనాలెట్టించారో! మా వోళ్లంతా ఒకటే చెప్పుకుంటున్నారు' – ముఖమంతా వెలిగిపోతుంటే ఆ ఇంట్లో నాలుగు రోజుల క్రితం జరిగిన అన్నపూర్ణ షష్టిపూర్తి సంబరం గురించి, పనుల్లో సాయం అందించిన తనకు అందిన బహుమతుల గురించి ఆనందంగా చెప్పుకొస్తోంది మల్లమ్మ.

లోపల గదిలో పడుకున్న అరుణ చెవిలో ఈ సంభాషణంతా పడుతోంది. లేవాలనిపించక అలా పడుకుండిపోయింది.

పది నిముషాలు దాటినా అరుణ లోపల్నుంచి రాకపోవటంతో అన్నపూర్ణ లేచి వంటింటి వైపు వెళ్లింది. కోడలు అక్కడ కనిపించకపోవటంతో గదిలోకి చూసింది.

అరుణ పడుకుని ఉంది.

'ఈవేళప్పుడు ఇలా పడుకుందేమిటి ఎప్పుడు లేనిది' అనుకుంటూ తనే పాలపద్దు రాసి డబ్బు లెక్క చూసి మల్లమ్మని పంపించింది.

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది.

అన్నపూర్ణ షష్టిపూర్తి ఫోటోలు చూస్తూ ఆలోచనలో పడింది .

సరిగ్గా వారం క్రితం ఇంట్లో ఉన్న తమకి కాని, పెద్ద కొడుకు, కోడలుకి కాని తెలియబరచకుండా ముంబాయి నుండి చిన్న కొడుకు ప్రదీప్, కోడలు సుభాషిణి తన అరవైయ్యో పుట్టినరోజుని ఒక ఈవెంట్ మేనేజ్‌మెంటు సర్వీసు ద్వారా ఘనంగా ఏర్పాటు చేసేసేరు.

అన్నపూర్ణ దంపతులు, పెద్దకొడుకు మోహన్, కోడలు అరుణ అంత నిశ్శబ్దంగా అన్నీ అమర్చిన ప్రదీప్, సుభాషిణిల నేర్పు చూసి మెచ్చుకోకుండా ఉండలేకపోయేరు.

బంధువర్గమైతే సరేసరి! ఇన్నేళ్లుగా బంధువుల్లో కూడా ఇంటి యజమాని అంటూ మగవారికి జరిపినట్లు ఆడవారికి ఎవరూ షష్టిపూర్తి వేడుకలు జరిపిన సందర్భాలు లేవు.

అలాటి ఆలోచనే ఎవరూ చెయ్యలేదు మరి!

ఇంటికొచ్చిన బంధుమిత్రులంతా ఆ వేడుక చూసి సంబరపడిపోయేరు. ఎవరి నోట విన్నా సుభాషిణి పేరే! అత్తగారి పుట్టినరోజుని బోలెడంత ఖర్చు పెట్టి, అంత గొప్పగా, సమర్థవంతంగా జరిపినందుకు ఆమె చొరవను పొగడ్తలతో ముంచెత్తేసేరు.

వచ్చిన బంధుమిత్రులకు చక్కగా అతిథి మర్యాదలు జరిపి, ఎక్కడి వాళ్లని అక్కడికి పంపేవరకు ఆ ఇంటి పెద్ద కోడలు అరుణ క్షణం ఊపిరి తీసుకోకుండా తిరిగింది. బంధువులు పూర్తిగా వెళ్లకుండానే ప్రదీప్, సుభాషిణి సెలవు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఎన్. అనూరాధ



# మనలో మనిషి

## ముళ్లపూడి వెంకటరమణ

నాకు తెలిసిన వెంకట రమణ ఏడుకొండల మీద కొలువున్న వాడు కాదు.

నేను పుట్టిన ఊరైన మద్రాసులో పరువున్న వాడు.

ఇంటి పేరు చూస్తే మా పితామహుడి అత్తారింటి పేరు. ఈయన అత్తారి ఇంటి పేరూ, మా అత్తారి ఇంటి పేరూ ఒకటే – 'నందూరి'. వాళ్ళ కుదురు, వీళ్ళ కుదురు ఒకటే కానుమోలు. ఆయన భార్య పేరు శ్రీదేవి, మా ఆవిడ పేరు విజయలక్ష్మి.

ఆయన గురువు, నేను శిష్యుడు.

అయితే నా దగ్గర మేస్టరుగా పనిచేసిన విషయం నేను చెప్పేదాకా ఆయనకీ తెలియదనుకో! అంతా డిస్టెన్సు ఎడ్యుకేషన్. అంతా ఆయన్ని చదివి నేర్చుకున్నదే!

ఇదంతా ఎందుకు వ్రాస్తున్నాను అంటే ఇద్దరం 'ఆంధ్రపత్రిక'కి వ్రాసిన వాళ్ళం.

పైగా నేను, ఆయన 'రచన' శాయికి చాలా దగ్గర వాళ్ళం.

ఈ వ్యాసం లక్ష్యం, ఆయన రచనల గొప్పతనం మీకు చెప్పటానికి కాదు. మీకే బాగా తెలుసు!

ఇవి నేను నెమరేసుకుంటున్న మెమొరీస్... అంతే!

నేను, శ్రీపాద వెంకటాచలం ఎల్లమ్మతోటలో కంప కొట్టి ఎండపెట్టి, భోగిమంటలు వేసుకుంటున్న రోజుల్లో, "ఇతగాడెవరో 'భోగిమంట' అంటూ కథ వ్రాసాడు" అంటూ శ్రీపాద పరిఘెట్టుకుంటూ వచ్చి చెప్పాడు.

అది మాకు చాలా నచ్చింది.

అది వ్రాసినవాడు ముళ్లపూడి.

మా జీవితాల్లోకి అలా నడచివచ్చినవాడు ముళ్లపూడి. అప్పారావులు, గుర్నాధాలు, వరలక్ష్ములు, గోపాళాలు, రాధలు, ఇద్దరు అమ్మాయిలు–ముగ్గురు అబ్బాయిలు, వాళ్ల భగ్నహృదయాలు, కార్చిన భాష్పకణాలు ఎన్నో మా జీవితాలతో ముడిపడిపోయాయి. ఆడపిల్లల బళ్లు గుళ్లు అని సుబ్బలక్ష్మి ముక్కే ముగ్గు కంటే బావుంటుందని మాకు అర్థమైపోయింది.

హిందూ రీడింగ్ రూమ్ దాకా వెళ్లి ఆంధ్రసచిత్ర వారపత్రిక కొని, అందులో అచ్చైన 'బుడుగు' రోడ్డు మీద చదువుకుంటూ, నవ్వుకుంటూ వస్తూ ఉంటే అమ్మాయిలు అపార్థం చేసుకోవటాలు, అవి బలపడి, ముందర కాళ్లకి మూడుముళ్ల బంధాలు అవటం... అవన్నీ వేరే కథలు!

వీధిలో యువరాజుల్లా తిరిగి వస్తే మహారాజుల పెద్ద కొడుకుల భార్యలు మమ్మల్ని మర్యాద చేసి 'పిల్లల అడ్డ బాబాయి'ల బిరుదులు ఇవ్వటం, ఆఫ్రికాలోని సింహం గర్జించిన తెలుగు సినిమాలు చూస్తూ, 'మేమగునో జీవిత మేమగునో...' అని పాడుకోవటాలు అన్నీ ముళ్లపూడితో పరిచయంలేని రోజుల్లోనే జరిగిపోయాయి.

గురజాడ తరవాత మా నోళ్లల్లో నానిన రచయిత ముళ్లపూడి.

కాలం ఎల్లప్పుడు ఒకలా ఉండదు.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

కవనశర్మ

# కొద్ది నెలలలో ప్రారంభం!

# సరికొత్త సీరియల్ నవల

## రచన

## జీనాదేవి


**చందాదారులు కండి!**

**కొంత సొమ్ము ఆదా చెయ్యండి!**

విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7

స్వదేశీ చందా వివరాలు :

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు :

**సర్‌ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో మాత్రమే చెల్లించాలి. వివరాలకు ఫోన్ (040-2707 1500) ద్వారా సంప్రదించండి.

**చందా కూపను**

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..............................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

......................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

Sub. Code No.

Amount ₹ ......................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ₹ **50/-** (for amounts upto ₹ 1000/-) and ₹ **.65/-** (for amounts above ₹ 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

285

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ......................................................................

ఆనాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక కథ • అందాల బాపు బొమ్మతో...



మంగళవాయిద్యాలతో సహా ఫెళ్లుమంటూ పెళ్ళయే సరికి భళ్లున తెల్లారింది. వాయిద్యగాళ్లు వాద్యాలు మూట గట్టి సద్దుతున్నారు. మెత్తటి నిశ్శబ్దం ఏర్పడింది.

తెల్లటి ఉదయాన చల్లటి గాలి వస్తూంటే పెళ్లి జరిగిన ఆ తోటలో కళ్యాణ శోభ వెల్లివిరిసింది.

పిల్లలు నిద్ర లేచారు.

పెళ్లి మంటపం శుభ్రం చేసి తరువాత కార్యక్రమానికి సన్నాహాలు సాగిస్తున్నాడు వియ్యన్నగారు.

అందరూ ముఖాలు కడుక్కుని కొందరు స్నానాలు చేసి మళ్ళా పందిట్లోకి చేరే సరికి ఫలహారాల ఆకులు పరిచి ఉన్నాయి. పెద్దవాళ్లు పెద్దరుగు మీద విడిగా కూర్చున్నారు – పెళ్లికొడుకుతో మాట్లాడుతూ.

పెళ్ళికొడుకు తమ్ముడు నరసు అక్కడికి చేరాడు కానీ వాళ్ళ మావయ్య గసిరాడు – "పెద్దవాళ్ళ మధ్య నువ్వెందు కురా సత్రకాయ వెధవా" అని.

పందిట్లో కూచున్న చిల్లర సత్రకాయలు ఫకాలున నవ్వారు.

నరసుకి ఉక్రోషం వేసుకొచ్చింది. ఒక్కమాటు ఇటూ అటూ చూశాడు. ఆరున్నొకటి ఆలాపించాడు. కాళ్లు నేలకేసి బాదుతూ గట్టిగా, అస్పష్టంగా తిట్టుకుంటూ వంటింటికేసి బయలుదేరాడు.

పెద్దరుగు చివరనే కూర్చున్నారు సుబ్రహ్మణ్యంగారు. పక్కనించి పోతున్న నరసు చొక్కా పట్టుకుని దగ్గరికి లాక్కున్నాడు.

"లేదు బాబూ ఏడవకూడదు. మొగాళ్లు పైకి ఏడవరు. ఇక్కడ కూచో" అంటూ తన పక్క కూర్చోపెట్టాడు.

అరుగు మీద కూచున్న ఆరుగులు పెద్దలూ, పెళ్లికొడుకూ బ్రహ్మాండం బద్దలయ్యేట్టు నవ్వారు – రిహార్సల్ వేసుకుని నవ్వుకి సిద్ధంగా ఉన్నట్టు.

నరసు ఏడుపు మాని బిత్తరపోయి చూశాడు.

వాడికి సందేహం వచ్చింది – 'ఇప్పుడు వాళ్లు నవ్వింది తనని చూశా, సుబ్రహ్మణ్యంగారు ఏదో అన్నదానికా' అని. ఏమైతేనేం, తను పెద్దాళ్ల మధ్యన కూచున్నాడు. గర్వంగా చూశాడు పందింట్లో సత్రకాయల కేసి. కానీ వాళ్లంతా ఇడ్లీలోకి చట్నీ ఎక్కువ వేయించుకొనే గొడవలో పడి ఉన్నారు. మళ్లీ సుబ్రహ్మణ్యంగారి వేపు చూశాడు. ఆయన్ని చూస్తే దేముడు జ్ఞాపకం వచ్చాడు. దేముడు మంచివాడు. దేముడు అందరికీ సాయం చేస్తాడు. ఆ మాటకొస్తే అసలు అన్నీ ఇచ్చేది దేముడే!

నీరుకావిపంచె కట్టుకున్నాడాయన. కోలగా దోసకాయలా ఉన్న పెద్ద ముఖం, వాలి గుబురుగా ఉన్న మీసాలు,

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ముళ్లపూడి వెంకటరమణ



ఒకానొక ప్రచార చిత్రం



ముక్కు చెవులు కోయబడిన శూర్పణఖ

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020